క్లుప్తంగా

గ్రామీణ ప్రాంతాలకు కార్పొరేట్ విద్య



స్కూల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సుల్తానాబాద్: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారికి కార్పొరేట్ విద్య అందించేందుకు ముందుకు రావడం శుభపరిణామం అని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. శనివారం సుల్తానాబాద్ పట్టణంలో నేహా హైస్కూల్‌ను ఆయన ప్రారంభించారు. కరస్పాండెంట్ దేవేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ స్వప్న రావు, జెడ్పీటీసీ మినుపాల స్వరూపారాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి, కౌన్సిలర్లు రాజయ్య, రాజు, మాజీ ఎంపీటీసీ పల్లా సురేశ్, మాజీ సర్పంచ్ అన్నయ్యగౌడ్, ప్రకాశ్ రావు, దామోదర్‌రావు, సతీశ్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రం వద్ద ఎంపీడీవో అలీం

రామగుండం: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ముందస్తుగా అంతర్గాం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను శనివారం ఎంపీడీవో ఎంఏ.అలీం సందర్శించారు. ఈ సందర్భంగా గోలివాడ, పెద్దంపేట, రాయదండి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి వాటి పరిసరాల పరిశుభ్రత, మౌలిక సదుపాయాల కల్పన, ర్యాంపుల పరిశీలన తదితర అంశాలపై సంబంధిత పోలింగ్ కేంద్రం బీఎల్‌వోతో కలిసి సందర్శించి పలు సూచనలు, సలహాలిచ్చారు.

పెద్దపల్లిలో కాంగ్రెస్ గెలుపు ఖాయం



మాట్లాడుతున్న కొమురయ్య

పెద్దపల్లిరూరల్: కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు ఖాయమని డీసీసీ మాజీ అధ్యక్షుడు ఈర్ల కొమురయ్య అన్నారు. పెద్దపల్లిలో శనివారం విలేకరులతో మాట్లాడారు. 40ఏళ్లకాలంగా కాంగ్రెస్ పటిష్టత కోసం పనిచేసిన తనను పార్టీ అధిష్ఠానం గుర్తించలేదన్న అసంతృప్తితో బయటకు వెళ్లానన్నారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో పార్టీ అధిష్ఠానమే ఘర్‌వాపసీ పేరిట పార్టీని వీడిన వారందరినీ పార్టీలో చేరేందుకు ఆహ్వానించి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్ సమక్షంలో పార్టీలో చేరానని స్పష్టం చేశారు. ఎస్పీ రాజయ్య, మాజీ ఎంపీటీసీ రవి ఉన్నారు.

బీజేపీలో చేరిక



బీజేపీలో చేరుతున్న మాజీ సర్పంచ్ రమేశ్

ముత్తారం: మండలంలోని ఖమ్మంపల్లి మాజీ సర్పంచ్ సముద్రాల రమేశ్ శనివారం మంథనిలో బీజేపీ పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జి వినోజ్ పి.సెల్వం సమక్షంలో బీజేపీలో చేరారు. రమేశ్‌కు వినోజ్ పి.సెల్వం పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్‌రెడ్డి, నాయకుడు చల్లా నారాయణరెడ్డి ఉన్నారు.

ఆయన నేత్రాలు సజీవం



మల్లయ్య (ఫైల్)

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన అర్శనపల్లి మల్లయ్య(68) అనే సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబసభ్యులకు అవయవదానంపై సదాశయ ఫౌండేషన్ అవగాహన కల్పించడంతో ఆయన నేత్రాలను దానం చేసేందుకు అంగీకరించారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడు మల్లయ్య నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకు టెక్నీషియన్ రాజన్న సహకారంతో సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. అనంతరం ఫౌండేషన్ ప్రతినిధులు టి.శ్రావణ్‌కుమార్, కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి భీష్మాచారి, కేఎస్.వాసు, జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి రాజమౌళి మృతుడి కుటుంబసభ్యులను అభినందించారు. కార్యక్రమంలో మృతుడి కుటుంబసభ్యులు సుశీల, సంతోష్, మేఘన, లింగాపూర్ మాజీ సర్పంచ్ అర్శనపల్లి మల్లీశ్వరి-శ్రీనివాస్, మారం వెంకటేశ్, రవి ఉన్నారు.

ఓటు అవగాహన ర్యాలీ



జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న ఆర్డీవో గంగయ్య



ర్యాలీగా వెళ్తున్న మున్సిపల్ ఉద్యోగులు, పారిశుద్ధ్య సిబ్బంది

పెద్దపల్లిరూరల్: పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు అందరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆర్డీవో గంగయ్య కోరారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్ సారథ్యంలో శనివారం నిర్వహించిన ఓటు అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పట్టణ పురవీధుల్లో ప్రదర్శనగా తిరిగి ఓటు ప్రాముఖ్యతను వివరించారు. ఈ ఎన్నికల్లో అత్యధిక పోలింగ్ నమోదైన జిల్లాగా గుర్తింపు పొందేలా అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎస్సై మల్లేశ్, ఏఈ సతీశ్, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ఎలిగేడు: మండలంలోని గ్రామాల్లో ప్రత్యేక అధికారులు పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని ఎంపీపీ తానిపర్తి స్రవంతి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ స్రవంతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో హెచ్ఎంతోపాటు వీవో అధ్యక్షురాలితో కమిటీ సభ్యులుగా చేర్చి, 14 పాఠశాలకు రూ.25వేల చొప్పున నిధులు రాగా బ్యాంకుల్లో జమచేశామని ఎంపీడీవో భాస్కర్‌రావు తెలిపారు. త్వరలోనే పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన సభలో పేర్కొన్నారు. గ్రామాల్లో



మాట్లాడుతున్న ఎంపీపీ స్రవంతి

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ యశశ్రీ సభలో తెలిపారు. గ్రామాల్లో ఉపాధిహామీ కూలీలు పనులకు వచ్చేలా, రైతులు చెరువుమట్టిని పంటపొలాల్లో పోసుకునేలా ప్రోత్సహించేలా అందరూ కృషి చేయాలని ఏపీవో సదానందం సభాదృష్టికి తీసుకొచ్చారు. ఎస్సారెస్పీ డీ-86 కెనాల్, ఉపకాల్వల మరమ్మతుకు ప్రతిపాదనలు పంపినట్లు ఎస్సారెస్పీ ఏఈ చెప్పారు. గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహించే వారిపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎక్సైజ్ ఎస్సై సరిత పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని ఎంపీపీ కోరారు. ఎంపీవో అనిల్‌రెడ్డి, ఎంపీటీసీలు ఇరుగురాల సావిత్రమ్మ, తూడి లక్ష్మి, కొత్తిరెడ్డి ప్రేమలత, ఏపీవో సదానందం, ఏపీఎం సుధాకర్, వెటర్నరీ వైద్యులు ఝాన్సీ, విద్యుత్ ఏఈ సంపత్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సూర్యకళ, హెల్త్‌ఎడ్యుకేటర్ రాజ్యేరిదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలి

సుల్తానాబాద్‌రూరల్: కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సుల్తానాబాద్ మండలం గట్టెపల్లి, కదంబాపూర్, మంచిరామి, తొగర్రాయి, కనుకుల గ్రామాల్లో శనివారం ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి చేతిగుర్తుకు ఓటు వేయాలని కోరారు. నాయకులు శ్రీనివాస్, అంజయ్య, సురేశ్‌రెడ్డి, సదయ్య, శ్రీగిరి శ్రీనివాస్, అన్నయ్యగౌడ్, ప్రకాశ్‌రావు, మహేందర్, రాములు, చిలుక సతీశ్, అనిల్ పాల్గొన్నారు.

రామగుండం: రామగుండం రైల్వే వ్యాగన్ వర్క్‌షాపులో కాంగ్రెస్ శ్రేణులు విస్తృత ప్రచారం చేపట్టారు. నమూనా బ్యాలెట్ పేపర్‌ను చూపిస్తూ చేతిగుర్తుకు ఓటు వేయాలని కోరారు. పార్టీ ముఖ్యులు అనుమాస శ్రీనివాస్, ఇఫ్తాకర్ అహ్మద్, బందారపు బుగ్గరాములుగౌడ్, సూర తార, బోదాసు రజిత పాల్గొన్నారు.

ఎలిగేడు: మండలంలోని దూళికట్టలో ఉపాధిహామీ కూలీలను కలిసి ప్రచారం నిర్వహించారు. ఎంపీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేయాలని హమాలీ, ఉపాధి కూలీలను అభ్యర్థించారు. సింగిల్‌విండో డైరెక్టర్లు పోల్సాని పుల్లారావు, బుద్దినేని వామన్‌రావు, మాజీ సర్పంచ్ గొల్లె కావేరి, పర్శరాములుగౌడ్, మాజీ ఎంపీటీసీ గొల్లె భూమేశ్, మేచినేని శ్రీనివాసరావు, కొమురయ్యగౌడ్, కొమురయ్యయాదవ్, మల్లేశంయాదవ్ పాల్గొన్నారు.

జూలపల్లి: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీని గెలిపించాలని రాష్ట్ర యూత్ కోఆర్డినేటర్ కొండి సతీశ్, మాజీ జెడ్పీటీసీ పాటకుల నర్సయ్య కోరారు. మండల కేంద్రంలో శనివారం వారు కరపత్రాలు పంచుతూ ఇంటింటా ప్రచారం చేశారు. సుంకె రామ్మూర్తి, అతిక్ పాషా, గౌస్‌పాషా, మామిడి రాజేందర్, ప్రభాకర్, చీదురు శ్రీనివాస్, ముమ్మడి రవి, కొండ మల్లేశం, చీదురు ఆంజనేయులు ఉన్నారు.



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ముత్తారం: మండలంలోని ఓడెడ్‌లో కాంగ్రెస్ నాయకులు శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఉపాధిహామీ పనుల వద్దకు వెళ్లి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, పీఏసీఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, నాయకులు మద్దెల రాజయ్య, దాసరి చంద్రమౌళి, తీగల సత్యనారాయణరావు, కోటగిరి శ్రీనివాస్, సదానందం పాల్గొన్నారు.

పాలకుర్తి: కాంగ్రెస్‌తోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని, పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని కన్నాల సింగిల్‌విండో చైర్మన్, కేశోరాం కంపెనీ పర్మినెంట్ యూనియన్ అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డి కోరారు. శనివారం కన్నాల గ్రామ శివారులో ఉపాధిహామీ పనులు నిర్వహిస్తున్న కూలీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కేశోరాం పర్మినెంట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి దాడి మహేశ్, డిష్ ఖదీర్, బూర్ల కనుకయ్య పాల్గొన్నారు.

సుల్తానాబాద్: పట్టణంలోని 12వ వార్డులో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణకు మద్దతుగా మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి ఇంటింటి ప్రచారం చేశారు. పార్టీ వార్డు కౌన్సిలర్ రాజయ్య, సీనియర్ నాయకులు తిరుపతి, సురేశ్, రాజలింగం ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్: కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే నిరుపేదలకు న్యాయం జరిగిందని మాజీ ఎంపిపి కాంగ్రెస్ నాయకుడు సారయ్య గౌడ్ అన్నారు. పెద్దపల్లి లోక్‌సభ స్థానానికి పోటీ చేస్తున్న గడ్డం వంశీ కృష్ణకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థిస్తూ శనివారం మంగపేట, వెన్నంపల్లి, జాఫర్‌ఖాన్‌పేట గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఉపాధిహామి కూలీలకు వద్దకు మజ్జిగ పాకెట్లు పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, నాయకులు పాల్గొన్నారు.

రామగిరి: మండలంలోని రామయ్యపల్లిలో ఎంపీపీ ఆరెల్లి దేవక్క, కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు రోడ్డ బాపన్న, జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, నాయకులు దేవునూరి రజిత, గంట వెంకట రమణారెడ్డి, ముస్త్యాల శ్రీనివాస్, బర్ల శ్రీనివాస్, దాడి రాయమల్లు, దాసరి శివ పాల్గొన్నారు.

ఓదెల: మండలంలోని మడక, నాంసానిపల్లె, కొలనూర్ గ్రామాల్లో ఉపాధి కూలీలతో ప్రచారం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, పొత్కపల్లి సింగిల్‌విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, ఎంపీటీసీ రాగిడి రవీందర్‌రెడ్డి, నాయకులు మ్యాడగోని మల్లేశంగౌడ్, నిరంజన్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, రాజేశ్ పాల్గొన్నారు. కొలనూర్‌లో ఉపాధికూలీలకు కాంగ్రెస్ నాయకులు బైరి రవిగౌడ్, దొడ్డె స్వామి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

కమాన్‌పూర్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి కేంద్రంలో అధికారంలో వస్తుందని, రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అవుతారని పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ పరిశీలకులు కసుబా శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని జూలపల్లికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని సూచించారు.



శ్రీనివాసరావును సన్మానిస్తున్న రాజు

శ్రీనివాసరావును మండల శాఖ అధ్యక్షుడు వైనాల రాజు సన్మానించారు. దాసరి గట్టయ్య, బూస తిరుపతి, చొప్పరి శేఖర్, జంగిలి కుమార్, అబ్బెంగుల కుమార్, మాదరబోయిన ముత్యాలు పాల్గొన్నారు.

రామగుండానికి ఏంచేశారో చెప్పి ఓట్లడగాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని: బీఆర్‌ఎస్ నాయకులు రామగుండానికి ఏం చేశారో చెప్పాలని కాంగ్రెస్ నాయకులు బొంతల రాజేశ్, మహంకాళిస్వామి ప్రశ్నించారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. త్వరలో రూ.400కోట్లతో రామగుండం అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయన్నారు. 60 మెగావాట్ల బీపవర్‌హౌస్‌ను 800 మెగావాట్లుగా అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారన్నారు. గోదావరిఖనిలో వ్యాపారం అభివృద్ధి చేసేందుకు రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ నిర్ణయం తీసుకున్నారన్నారు.

నేడు హాస్య వల్లరి

కోల్‌సిటీ: ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని మార్కండేయ కాలనీలో 'హాస్యవల్లరి' నిర్వహిస్తున్నట్లు క్లబ్ నిర్వాహకులు మేజిక్ రాజా, చంద్రపాల్ తెలిపారు. హాస్యాభిమానులు అధిక సంఖ్యలో హాజరై ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సంక్షిప్త వార్తలు

వర్తక, వ్యాపారులకు అండగా ఉంటా

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి వర్తక, వ్యాపారుల సమస్యల పరిష్కారంలో అండగా ఉంటానని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పట్టణంలో శుక్రవారం రాత్రి ఆర్యవైశ్య భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కిరాణ మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ సందర్భంగా వ్యాపారస్తులు ఎమ్మెల్యేను సత్కరించారు. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయప్రకాశ్, దీపారాంతో పాటు ప్రదీప్‌లోయ, కేశెట్టి రవీందర్, ఎల్లంకి సునీల్, బజ్జూరి సురేశ్‌తో పాటు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమల్‌కిషోర్ శారడ, కార్యదర్శి మస్రత్, వినోద్, మాజీ ఎంపీపీ రామ్మూర్తి, వరప్రసాద్, రమేశ్ పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగించుకోండి

కమాన్‌పూర్: సిద్దిపల్లె, పెంచికల్‌పేట, శాలపల్లెలో ఉపాధిహామీ కూలీలకు మహిళా సాధికారిత కేంద్రం కో ఆర్డినేటర్ అరుణ ఓటుహక్కు వినియోగంపై అవగహన కల్పించారు.

విద్యుత్ భద్రత వారోత్సవాలు

గోదావరిఖనిటౌన్: సబ్ డివిజన్‌లో శనివారం విద్యుత్ భద్రత వారోత్సవాలు ప్రారంభించారు. స్థానిక ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో డీఈ ఈశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రచార పోస్టర్ విడుదల చేశారు. ఏడీఈ శ్రీనివాస్, ఏఈలు మహిపాల్‌రెడ్డి, హరీశ్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు పండ్లు పంపిణీ

సుల్తానాబాద్: పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదు రాజమల్లు స్మారకార్థం సందర్భంగా పట్టణంలోని మినీ స్టేడియంలో జరుగుతున్న ఖేలో ఇండియా ఖోఖో కోచింగ్ క్యాంప్‌లో పాల్గొన్న క్రీడాకారులకు స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్ అరటి పండ్లు, బిస్కెట్స్, వాటర్ బాటిల్స్ అందజేశారు. సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ అంతటి శంకరయ్య, అంతర్జాతీయ క్రీడాకారులు గెల్లు మధుకర్ సీనియర్ క్రీడాకారులు అమిరిశెట్టి తిరుపతి, జిల్లా మున్నూరుకాపు సెక్రటరీ దొడ్ల దేవేందర్ పటేల్, ఆలేటి సంపత్, ప్రణయ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్‌లో పలువురు బీఆర్‌ఎస్ నాయకులు శనివారం రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ విజయం కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని రాజ్‌ఠాకూర్ పిలుపునిచ్చారు. బూర్ల శ్రీనివాస్, డబ్బేటా మల్లేశ్, కన్నూరి శంకర్, కందుల సతీశ్, ఆడెపు రాజేశం పాల్గొన్నారు.

నియామకం

మంథని: ఏఐసీసీ లీగల్ సెల్ విభాగం పెద్దపల్లి పార్లమెంట్ పరిశీలకుడిగా మంథనికి చెందిన ప్రముఖ న్యాయవాది చంద్రుపట్ల రమణకుమార్ నియమితులయ్యారు. కాంగ్రెస్ లీగల్ సెల్‌లో పొందుపర్చిన అంశాలను ఆయన పరిశీలించి నివేదిస్తారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు శ్రీనుబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్‌రెడ్డి, న్యాయవాది ఆర్ల నాగరాజు అభినందించారు.

ఆరోగ్యకేంద్రానికి వాటర్ ఫ్రిజ్ వితరణ

ఓదెల: ఓదెల ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదు రాజమల్లు స్మారకార్థం కుటుంబసభ్యులు వాటర్ ఫ్రిజ్ శనివారం అందజేశారు. మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవికుమార్, నాయకులు గుండేటి ఐలయ్యయాదవ్, కందుల అశోక్ ఉన్నారు.

'ట్రినిటి'లో వీడ్కోలు హంగామా



నృత్యం చేస్తున్న విద్యార్థులు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని ట్రినిటి ఇంజినీరింగ్ కాలేజీలో ఫేర్‌వెల్ డే కార్యక్రమం నిర్వహించారు. బందంపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాలేజీ అకడమిక్ డైరెక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ మణిగణేశ్ మాట్లాడారు. ఇటీవల నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో 17 కంపెనీలు పాల్గొనగా 224మంది ఉద్యోగాలు సాధించారని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇచ్చిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. రాజిరెడ్డి, ప్రభాకర్, స్వాతి, పద్మిని, ఆరిఫ్, కౌసల్య, శ్రీధర్, రామ్మోహన్, శివకుమార్ పాల్గొన్నారు.

కార్మికుల షిఫ్ట్ వేళలు మార్చాలి

గోదావరిఖని: సింగరేణి ఓపెన్‌కాస్టులలో పనిచేస్తున్న కార్మికులు ఎండ తీవ్రతతో అనారోగ్యానికి గురవుతున్నారని ఏఐటీయూసీ నాయకులు పేర్కొన్నారు. శనివారం ఆర్జీ-1 ఏరియా ఓసీపీ-5 ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అవుతోందన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి వెంటనే షిఫ్టు వేళలు మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గుర్రం ప్రభుదాస్, గండి ప్రసాద్, బోగ సతీశ్‌బాబు, చంద తిరుపతి, రాయుడు శ్రీనివాస్, చీకటి అంజయ్య, గోవిందరాజులు, భక్తి శ్రీనివాస్, దాసరి సురేశ్, సోమ నర్సయ్య, ఆవుల సత్యనారాయణ, రాజేంద్రప్రసాద్, మహిళా నాయకురాలు నర్మద పాల్గొన్నారు.

పని చేయలేకపోతున్నాం

గోదావరిఖని: మండుతున్న ఎండలతో పనిచేయలేకపోతున్నామని పనివేళలు మార్చాలని కోరుతూ ఏఐటీయూసీ నాయకులు శనివారం ఆందోళన నిర్వహించారు. పారిశ్రామిక ప్రాంతంలో 44డిగ్రీలకు పైగా ఎండలు మండుతున్నాయని, క్వారీలో మరో నాలుగు డిగ్రీల వేడి అదనంగా ఉంటోందన్నారు. దీంతో చాలామంది కార్మికులు ఎండదెబ్బకు గురై అస్వస్థతకు గురవుతున్నారన్నారు. ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 గని మేనేజర్‌కు వారు వినతిపత్రం అందజేశారు. నాయకులు ఎల్.ప్రకాశ్, జీగురు రవీందర్, కె.రాజరత్నం, ఎజ్జె రాజయ్య, శ్యాంసన్, అన్నారావు, సంపత్ ఉన్నారు.



వినతిపత్రం ఇస్తున్న ఏఐటీయూసీ నాయకు

పట్టించుకోవడం లేదు..

రామగిరి: సింగరేణి కార్మికుల పనివేళలు మార్చాలని శనివారం ఓసీపీ-2 పీవో రాజేందర్‌కు ఏఐటీయూసీ ఆర్జీ-3 బ్రాంచ్ సెక్రటరీ ఎంఆర్‌సీరెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. యాజమాన్యం ఉత్పత్తి, ఉత్పాదకతపై దృష్టి పెడుతూ కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. యాజమాన్యం స్పందించి కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టిసారించాలని కోరారు. లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆయా గనులపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సెంట్రల్ సెక్రటరీ జూపాక రాంచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ డీ.టీ.రావు, పీట్ సెక్రటరీలు వెంకటస్వామి, కె.రాజయ్య, ఎ.పోశం, ఎం.వెంకటేశ్వర్లు, బాదె పోశం, వెంకటస్వామి, శ్రీనివాస్, సురేశ్, రత్నం, మల్లేశ్ పాల్గొన్నారు.

యాజమాన్యమే ఆదాయపు పన్ను చెల్లించాలి

- ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సీతారామయ్య

గోదావరిఖని: పెర్క్స్‌పై ఆదాయ పన్నును కోలిండియా మాదిరిగా సింగరేణి యాజమాన్యమే చెల్లించాలని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. జీడీకే-11గనిపై శనివారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఏఐటీయూసీ బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గత పదేళ్లలో కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్‌లుగా బీజేపీ ప్రభుత్వం మార్చిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను బడా పారిశ్రామిక సంస్థలకు అమ్మిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. గుర్తింపు పొందిన కార్మిక సంఘాలకు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని కేంద్ర కార్మిక శాఖ, సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసి నాలుగు నెలలు గడిచినా ఇప్పటికీ స్పందన లేదని పేర్కొన్నారు. సింగరేణి మనుగడ కోసం కొత్త గనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, రంగు శ్రీనివాస్, ఎం.సంపత్, ఎం.చక్రపాణి, మానాల శ్రీనివాస్, ఎంఏ గౌస్, చెప్యాల భాస్కర్, గోడిశల నరేశ్, ఏవీఎస్ ప్రకాశ్, ఆరెల్లి రాజేశ్వరరావు, ఆకునూరి శంకరయ్య, తాని రాజబాబు, వొన్నాల లక్ష్మీనారాయణ, తాళ్లపెల్లి శ్రీనివాస్, యాస శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీతారామయ్య

బీజేపీ మళ్లీ అధికారంలోకి రాబోతోంది

మంథని: నాలుగు వందల సీట్లు సాధించి బీజేపీ దేశంలో మరోసారి అధికారంలోకి రాబోతోందని ఆ పార్టీ తమిళనాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ సెల్వం జోస్యం చెప్పారు. పట్టణంలో శనివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశమంతా మోదీ పాలనవైపు చూస్తోందన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలను ప్రజలన నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. అనంతరం స్థానిక కూరగాయ మార్కెట్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి, కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొండపాక సత్యప్రకాశ్, అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్‌రావు, కో కన్వీనర్ నాంపల్లి రమేశ్, ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యుడు బోగోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో మోదీ పాత్ర కీలకం

పెద్దపల్లిరూరల్: గ్రామాలను అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు వీలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనేక పథకాలు అమలు చేశారని బీజేపీ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేటలో శనివారం ఉపాధికూలీల వద్దకు వెళ్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్‌కే ఓటు వేయాలని అభ్యర్థించారు. నాయకులు వేల్పుల రమేశ్, తిరుపతి, ఉమేశ్ పాల్గొన్నారు.



ఓట్లు అభ్యర్థిస్తున్న వినోద్ సెల్వం

బీజేపీ ఇంటింటి ప్రచారం

రామగుండం: కార్పొరేషన్ 20వ డివిజన్ పరిధిలోని రైల్వేస్టేషన్ ఏరియా, భరత్‌నగర్, శివాజీనగర్ కాలనీల్లో బీజేపీ శ్రేణులు ముమ్మర ప్రచారం చేపట్టారు. బీజేపీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాలనీల్లో ఇంటింటా ప్రచారం చేపట్టారు. పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మంద శ్రీనివాస్, జిల్లా నాయకుడు మామిడి రాజేశ్, మాతంగి రేణుక, అడ్లూరి రాజేశ్, గాండ్ల స్వరూప, పంగ రవి, వడ్డెపల్లి సదానందం ఉన్నారు.

బీఆర్‌ఎస్ హయాంలోనే సంక్షేమ పథకాల అమలు

జూలపల్లి: అట్టడుగు ప్రజానీకానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్‌ఎస్‌దేనని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ అన్నారు. మండలంలోని చీమలపేటలో బీఆర్‌ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరారు. తేలుకుంట, కుమ్మరికుంట ఎంపీటీసీలు కత్తెర్ల శ్రీనివాస్, మల్లేశ్‌యాదవ్, ముత్యాల స్వామి, తొంటి రవి, తొంటి బుచ్చయ్య, సంపత్, రమణ ఉన్నారు.

ధర్మారం: బీఆర్‌ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని శనివారం ధర్మారం మండలంలోని రెండు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు రాసూరి శ్రీధర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఈ రెండు గ్రామాల్లోని ఉపాధి హామీ కూలీలను కలిసి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ధర్మారం: ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు

పార్టీ గెలుపు కోసం కృషి చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: కాంగ్రెస్ గెలుపుకోసం ప్రతీ కార్యకర్త పని చేయాలని కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి కోరారు. శనివారం కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యైటింక్లయిన్‌కాలనీ ఐదు డివిజన్లకు సంబంధించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేటర్లు శంకర్ నాయక్, సాగంటి శంకర్, జక్కుల దామోదర్‌రావు, గౌస్ పాషా, రాములు, సాగర్, కుమార్, రాజు, దేవనపల్లి చక్రపాణి, తిరుపతిరెడ్డి, రాజరెడ్డి, రాజేశం, తిరుపతి, ప్రసాద్, అప్సర్, సునీత, అనిత, స్వర్ణలత, కళవతి, కుమార్, అజయ్, రాకేశ్ పాల్గొన్నారు. అలాగే 17వ డివిజన్లో యువజన మహిళా కార్యకర్తలు గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని ప్రచారం చేశారు.